## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 24 మే 2025 పేజీలు : 6 వేల : 2.00


## పత్రిక ప్రకటన...

రొంగల కువూరి శివ పార్వతి అనే నేను ఫిబ్రవరి(2025)లో తిరుపతి వెళ్లినప్పుడు నా పాస్పోర్టు కనిపించకుండా పోయింది. తర్వాత ఇంటికి వచ్చి అన్ని వస్తువులను సరి చూసుకున్నప్పుడు కూడా పాస్పోర్ట్ కనిపించలేదు. అప్పుడు నా పాస్పోర్ట్ పోయిందని గ్రహించాను. నా పాస్పోర్ట్ నంబర్ R 1606567 ఎవరికైనా దొరికినచో దయచేసి ఇట్టి నంబరుకు ఫోన్ 8639671596 చేయగలరు.

# అభివృద్ధి పథంలో తెలంగాణ

## సుసంపన్న భవిష్యత్తుకు సీఎం రేవంత్ హామీ




జహీరాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాతో ఇందిరమ్మకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, జిల్లా అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నిమ్జ్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం నుంచి రాష్ట్ర సమగ్రాభివృద్ధి వరకు పలు కీలక అంశాలపై ఆయన ప్రసంగించారు. మెదక్ తో ఇందిరమ్మ అనుబంధం, నిమ్జ్ అభివృద్ధి...మెదక్ పేరు వినగానే ఇందిరమ్మ గుర్తుకు వస్తారని, చివరి శ్వాస వరకు మెదక్ ఎంపీగా కొనసాగిన గొప్ప నాయకురాలు ఆమె అని రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన నిమ్జ్ అభివృద్ధిని తమ ప్రభుత్వం వేగవంతం చేసిందని తెలిపారు. నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారాన్ని పెంచామని, భూసేకరణను వేగవంతం చేశామని వెల్లడించారు. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు మొదలుపెట్టడం సంతోషంగా ఉందని ఆయన ప్రకటించారు...ఇందిరమ్మ ఇళ్లు, నిధుల మంజూరు.నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఈ వేదికగా ప్రకటించారు. ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి, ఇళ్ల పట్టాలు ఇచ్చే బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం, నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా నిధులు ఇస్తామని, సురేష్ షెట్కర్, సంజీవరెడ్డిలు నారాయణఖేడ్‌కు రెండు కళ్లలాంటివారని ప్రశంసించారు. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశామని, రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచి, భూమిలేని పేదలకూ భరోసా అందిస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులను అందించి వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని చెప్పి యువతను మోసం చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసిందని వెల్లడించారు.

# తెలంగాణ పై ఋతుపవనాల ప్రభావం

## నాలుగైదు రోజుల పాటు వర్షాలు




తెలంగాణ పై ఋతుపవనాల ప్రభావంతో పాటు అల్పపీడన ఎఫెక్టు పడింది. ఇది మరో వారం 10 రోజుల పాటు ఉండే అవకాశం ఉంది. నాలుగైదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ సిటీలోని కొన్ని ప్రాంతాలతో పాటు అటు పెద్దపల్లి, మంచిర్యాల, ములుగు, జయశంకర్ భూపాల్ పల్లి, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో వర్షపాతం ఎక్కువగా నమోదయింది. వర్షాల వల్ల కల్లాల్లో రైతులు ఎండబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. వర్షానికి కూడా వడ్లు కొట్టుకపోవడంతోటి అన్నదాతలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. నిర్మల్ జిల్లాకు సంబంధించినటు వంటి ఖానాపూర్ అలానేసారంగపూర్ కడెం ఈ మండలాల్లో బైంసా ఈ మండలాల్లో భారీగా వర్షం నమోదయింది. మరోవైపు తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండాకోతలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఈదురుగాలతో పాటు పిడుగులు ఉరుములు, మెరుపులతో కూడా చాలా ప్రాంతాలు దద్దరిల్లుతున్నాయి. ఈదురు గాలి ప్రభావం వలన పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ స్థంభించిపోయింది. వెంటనే అప్రమత్తైమన అధికారులు ఎప్పటికపుడు రోడ్డుపై పడ్డ వృక్షాలను తెలిగించే పనిలో పడ్డారు. ఓవరాల్ గా అయితే మరొక నాలుగైదు రోజుల పాటు తెలంగాణతో పాటు హైదరాబాద్ సిటీలో కూడా వర్షపాతం పడే అవకాశం ఎక్కువగా ఉంది. ఇందుకు తగ్గట్టుగా అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# పంచాయతీ ఎన్నికలు..!

## రెడీగా ఉన్న ఎన్నికల సంఘం..!




పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. జూన్ చివరి వారంలో లేదా జులై ప్రారంభంలో ఎన్నికలు జరపాలని ప్లాన్? చేస్తున్నది. దీనికి కొనసాగింపుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు కూడా వరుసగా చేపట్టాలని ఆలోచిస్తున్నది. గ్రామ పంచాయతీలకు సంబంధించిన కొన్ని పెండింగ్ బిల్లులను తాజాగా క్లియర్ చేయడం, మరికొన్నింటిని త్వరలోనే క్లియర్? చేసేందుకు ఏర్పాట్లు చేస్తుండడం, జూన్ 2 నుంచి 'రాజీవ్ యువ వికాసం' స్కీమ్? ప్రారంభిస్తుండటం, అదే నెలలో వీలైనంత మందికి రేషన్ కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయించడం వంటి చర్యలన్నీ ఎన్నికల సన్నాహాల్లో భాగమేనన్న ప్రచారం జరుగుతున్నది.మరోవైపు ఇప్పటికే జిల్లాల పర్యటనలు కొనసాగిస్తున్న సీఎం రేవంత్?రెడ్డి.. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో వన్? టు వన్? మాట్లాడుతున్నారు. ఇది కూడా ఎన్నికల సన్నద్ధతలోనే భాగమేనని రాజకీయ, అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఎన్నికల నిర్వహణపై ఉన్నతాధికారులకు సర్కార్? నుంచి స్పష్టమైన ఆదేశాలు అందినట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికలకు రెడీ అవుతున్న రాష్ట్ర సర్కారు.. ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించింది. పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం నింపే ప్రయత్నం చేస్తున్నది. పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లుల్లో తాజాగా రూ.153 కోట్లను విడుదల చేసింది. మరికొన్ని పెండింగ్ బకాయిలు దాదాపు రూ.300 కోట్లను కూడా త్వరలో రిలీజ్ చేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. ఇదంతా ఎన్నికల సన్నాహాల్లో భాగమేనన్న ప్రచారం జరుగుతున్నది.

# తెలుగు రాష్ట్రాల్లో కరోనా కలకలం



తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం రేగింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు కరోనా కేసులు వెలుగుచూశాయి.తాజాగా తెలంగాణలోనూ తొలి కరోనా కేసు నమోదైంది. హైదరాబాద్ కూకట్ పల్లిలోని ఓ డాక్టర్ కు కోవిడ్ పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. కరోనా కేసు నమోదవడంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కరోనా కేసులు వెలుగుచూసిన సంగతి తెలిసిందే. మరోవైపు దేశవ్యాప్తంగా 247 కోవిడ్ పాజిటివ్ కేసులు ఉన్నాయి. మహారాష్ట్ర, తమిళనాడులో కొత్త కేసులు నమోదయ్యాయి. ఏపీలో విశాఖ, కడప జిల్లాలలో కరోనా కేసులు బయటపడ్డాయి.కరోనాను ఎదుర్కొనేందుకు గాంధీ హాస్పిటల్ సిద్ధమైంది. గాంధీ హాస్పిటల్ లో 50 బెడ్స్ తో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. జనరల్ ఫిజీషియన్, పనమనాలజీ, మైక్రో బయాలజీ, అనస్తీషియా డాక్టర్స్, అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ తో కమిటీ ఏర్పాటు చేశారు అధికారులు. రేపు గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ అధ్యక్షతన సమావేశం కానుంది కోవిడ్ కమిటీ. కరోనాను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డాక్టర్స్ కమిటీ చర్చించనుంది.కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యం దృష్ట్యా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రార్థనా సమావేశాలు, సామాజిక సమావేశాలు, వేడుకలు, పార్టీలు, ఇతర సామూహిక కార్యక్రమాలను వీలైనంతవరకు వాయిదా వేసుకోవడం మంచిదని సూచించింది.రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఎయిర్ పోర్టులు వంటి రద్దీ ప్రదేశాల్లో ప్రజలు తప్పనిసరిగా కొవిడ్ నిబంధనలు పాటించాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా జనం ఎక్కువగా ఉండే చోట మాస్కులు ధరించడం తప్పనిసరని పేర్కొంది. జ్వరం, చలి, దగ్గు, తీవ్రమైన అలసట, గొంతు నొప్పి, రుచి లేదా వాసన తెలియకపోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, ముక్కు కారడం, వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA






# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ మే 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాజన్న ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఉదయాన్నే ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం 12:35 వరకు సుమారుగా 30 వేల 277 భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు ప్రకటనలో తెలిపారు. సమ్మర్ హాలిడేస్ నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు.

## హరితహారాన్ని నిలిపివేయండి, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడండి



**-సిపిఎం పార్టీ డిమాండ్..**

**వేములవాడ , మే 23 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

బోయిన్పల్లి మండలంలో అలాగే ఇతర ప్రాంతాలలో కూడా, అనేక చోట్ల రోడ్ల వెంబడి హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటి, తిరిగి అవి పెరిగి పెద్దదైన సందర్భంలో అవే చెట్లను విద్యుత్ సంస్థ శాఖ వారు కరెంటు తీగలకు అడ్డు తగులుతున్నయని కారణాలతో పూర్తిగా మిషన్ల ద్వారా కొట్టి వేయడం జరుగుతుంది. ప్రభుత్వాలు హరితాహారం కార్యక్రమాన్ని ప్రభుత్వ భూములలో, మైదాన ప్రాంతాలలో, అడవి ప్రాంతాలలో, కాల్వ గట్టు ప్రాంతాలలో పెట్టాల్సిన చెట్లను ఇలా రోడ్ల వెంబడి పెట్టడం వల్ల ఒకపక్క ఈదురు గాలులు బీభత్సంతో, నేల ఓరుగు తున్నాయి. మరో ప్రక్క, గొర్లు, మేకలు, ఎడ్ల పాలవుతున్నాయి. మరోపక్క గ్రామీణ ప్రాంత రైతులకు అవగాహన లేక వారి భూమిలో పత్తి పండించిన తథానంతరం, ఆ పత్తి పో రకను రోడ్లకు అనుకొని ఉన్న చెట్ల వద్దనే ఆ , పొరకను కుప్పలుగా వేసి, తగలబెట్టడం జరుగుతుంది. దీనివల్ల ఒకపక్క పర్యావరణం, మరోపక్క ప్రజాధనం చెట్లు నాటిన రూపం లో,దుర్వినియోగం పాలవుతుంది. ప్రభుత్వాలకు ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా ఎలా ఖర్చు పెట్టాలి అనేది చిత్తశుద్ధి లేకపోవడం వల్ల రాజుల పైసా రాళ్లపాలు అన్నట్టు, ప్రజలు అనేక రకాలుగా కష్టనష్టాలకు ఓర్చి ప్రభుత్వాలకు పన్నుల రూపంలో ఆదాయం కల్పిస్తే మరియు ప్రభుత్వాలు ఆ ప్రజాధనాన్ని ఏ పద్ధతిలో ఖర్చు పెట్టాలో సామాజిక స్పృహ లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమం పేరిట వందల కోట్ల రూపాయలు హరితహారం కార్యక్రమం రూపంలో దుర్వినియోగం పాలవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది కాబట్టి ఆ దిశగా వ్యవహరించాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరుగుతుంది.

# ఆదర్శ సమాఖ్య అధ్యక్షురాలుగా ఆవుల సౌజన్య



**చిన్నశంకరంపేటమే 23(మన వార్త ప్రతినిధి నరేందర్)** చిన్నశంకరంపేట మండలం ఆదర్శ సమాఖ్య అధ్యక్షురాలుగా జంగరాయి గ్రామానికి చెందిన ఆవుల సౌజన్య ఎన్నికయ్యారు. ఐకెపి ఎపిఎమ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షురాలుగా గజగట్లపల్లి గ్రామానికి చెందిన రాణి, కార్యదర్శిగా అంబాజీపేట గ్రామానికి చెందిన కుమ్మరి నిర్మల, కోశాధికారిగా ధర్పల్లి గ్రామానికి చెందిన సంతోష, సహాయ కార్యదర్శిగా బాగిర్తి పల్లి గ్రామానికి చెందిన కవిత, పలువురు మహిళలు కమిటీ సభ్యులుగా నియామకమయ్యారుఈ సందర్భంగా ఐకెపి సిబ్బంది నూతన కమిటీని సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆవుల సౌజన్య మాట్లాడుతూ మండల సమాఖ్య అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు.

# తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలి



**-యువ రైతు అక్కేం నాగరాజు..**

**ఇల్లంతకుంట మే 23 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలో కొనుగోలు ఆలస్యం చేయడమే తాము ఆకాల వర్షాల బారిన పడుతున్నామని యువ రైతు అక్కేం నాగరాజు శుక్రవారం రోజున ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో జరుగుతున్న జాప్యంతో రైతులందరం అవస్థలు పడుతున్నామన్నారు. ఈ ఆకాల వర్షాల వలన కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం కుప్పలు తడవకుండా రక్షించుకోలేక నాన ఇబ్బందులు పడుతున్నామన్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో దాదాపుగా ధాన్యం ఆరబోసి నెలలు గడుస్తున్న సరైన సమయానికి లారీలు రాక సరైన సదుపాయాలు లేక రైతులు ఇబ్బందులకు గురి అయ్యారు అని మ్యాచ్చుర్ వచ్చినా కూడా లారీల కొరత వల్ల,అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల కొన్ని గ్రామాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిచిపోయింది కాబట్టి అట్టి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం వర్షాకాలం ప్రారంభం కావస్తున్న సందర్భంగా ఎరువులు అందుబాటులో ఉండే విధంగా రైతులు ఇబ్బందుల బారిన పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

## ఎన్ హెచ్ ఆర్ సి రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ ని సన్మానించిన ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ సభ్యులు



**వేములవాడ మే 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ వేములవాడ కు ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ శ్రీ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి వచ్చిన సందర్భంగా, వేములవాడ పట్టణ ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ సభ్యులు వేములవాడ మండల చైర్మన్ శ్రీ తంగళ్ల గణేష్ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో జిల్లా కమిటి సభ్యులు, మండల సభ్యులు గౌరవ చైర్మన్ ని శాలువాలతో సత్కరించారు. రేపు రాష్ట్ర చైర్మన్, కమిటీ సభ్యులు వస్తున్నా నేపథ్యం లో రేపటి కార్యాచరణ గురించి మాట్లాడటం జరిగింది.

# నకిలీ విత్తనాల రవాణా,ఉత్పత్తి విక్రయాలపై ప్రత్యేక నిఘా



**-నకిలీ విత్తనాలు ఉత్పత్తి,అమ్మేవారిపై,రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు,పి.డి.యాక్ట్ నమోదు..**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా మే 23 (మన వార్త ప్రతినిధి):**

జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా,రవాణా,ఉత్పత్తి చేస్తున్నట్లు సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు,రైతులకు జిల్లా ఎస్పీ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో సూచించారు.వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై జిల్లా పోలీసులు సిద్ధంగా ఉందని నకిలీ విత్తనాల సరఫరా,ఉత్పత్తి,అమ్మకాలు అరికట్టడానికి వ్యవసాయ శాఖ,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో తరచు తనిఖీలు చెప్పట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా,విక్రయాలను అడ్డుకోవడానికి పోలీస్,వ్యవసాయ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారియెక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా,అమ్మిన,రవాణా చేసే వ్యక్తుల పై క్రిమినల్ కేసులు,పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ,పోలీసు అధికారులు పై ఉంటుందని,జిల్లా పరిధిలో ఉన్న ఫర్టిలైజర్ షాప్,సీడ్స్ షాప్స్ లపై నిఘా ఉంచి ఆకస్మిక తనికిలు చేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను,రవాణాను అడ్డుకట్ట వేయడం జరుగుతుందని,రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు,రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు,నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్100 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్,రిమాండ్ కి తరలింపు




**-సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా మే 23 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా బస్టాండ్ లో బంగారం దొంగలించిన నిందితున్ని సీసీ కెమెరాల ఆధారాలతో శుక్రవారం రోజున పట్టుకున్నట్లు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.వివరాల ప్రకారం బోయినిపల్లి మండలము జగ్గారావు పల్లి గ్రామానికి చెందిన కొమురయ్య అనే వ్యక్తి తేదీ:12-05-2025 వ తేదీ రోజున తన భార్య తో కలసి సిద్దిపేటలో ఉన్న తన బంధువుల పెళ్ళికి వెళ్తుండగా సిరిసిల్ల బస్ స్టాండ్ లో తన భార్య యొక్క హాండ్ బ్యాగ్ లో నుండి బంగారు నల్ల పూసల తాడు,ఒక జత బంగారు చెవుల కమ్మలు,బంగారు వంక ఉంగరము,బంగారు చైన్ గల డబ్బను గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా బస్ స్టాండ్ లో ఉన్న సీసీ కేమేరాల ఆధారంగా నిందితుని శుక్రవారం రోజున సిరిసిల్ల లోని పెద్ద బజారులో శివాలయం వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా.నిందితుడి వివరాలు కామారెడ్డి జిల్లా,పాల్వంచ మండలం,ఆరేపల్లి గ్రామానికి చెందిన వెలుపుల రాజేశ్వర్ రెడ్డి (31)నిందితున్ని పట్టుకొని అతని వద్ద నుండి 48.47 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనపరచుకొని నిందితుడు వెలుపుల రాజేశ్వర్ ను రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.అనంతరం పట్టణ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని బస్టాండ్ లాంటి రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలు బంగారముతో వెళ్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండవలెను.మహిళలు బంగారు ఆభరణాలతో ప్రయాణం చేస్తున్నప్పుడు లేదా ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు కానీ ఎవరినైనా తోడుగా తీసుకువెల్లవలెను.రద్దీ ప్రదేశాలలో,ఇంటి దగ్గరి ప్రదేశాలలో ఎవరైనా కొత్తగా గాని అనుమానముగా కానీ కనపడితే వెంటనే పోలీస్ వారికి సమాచారము అందించాలి.ఇంట్లోని బంగారు అభరణాలు,నగదును బ్యాంక్ లాకర్లో భద్రపర్చుకోవడం క్షేమాం అని సూచించారు.అత్యవసర పరిస్థితులు ఏర్పడితే 100 నెంబర్ కి డయల్ చేసి వివరాలు తెలియజేయాలి అని అన్నారు.ఇలా ఎవరైనా దొంగతనం లాంటి దుర్మార్గమైన పనులకు పాల్పడితే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకోబడుతుందని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన




**చిన్నశంకరంపేటమే 23 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన ఉంటుందని ఎంఈఓ పుష్పవేణి అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలంలోని సూరారం, బాగిర్తి పల్లి, గ్రామాలల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ఎంఈఓ పుష్పవేణి, పలువురు ఉపాధ్యాయులు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పుష్ప వేణి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనంతో పాటు అన్ని మౌలిక వసతులు ఉంటాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తును చూపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే మంచి ఉన్నత స్థాయిలో ఉండడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా నిమ్జ్ రైతుల అరెస్టు



**జహీరాబాద్, మే 23 (మన వార్తా):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా నిమ్జ్ బాధిత రైతులను, రైతు నాయకులను ముందస్తుగా పోలీసు అధికారులు అరెస్టు చేశారు. హద్నూర్ ఎస్ఐ చల్లా రాజశేఖర్ తన సిబ్బందితో వెళ్లి న్యాల్కల్ మండలం మామిడ్గి గ్రామంలో పలువురు రైతులను, నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ చర్యను రైతు నాయకులు, సామాజిక ఉద్యమకారులు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయించిన నిమ్జ్ రైతులను వెంటనే విడుదల చేయాలని, ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే పాలకులు ప్రజల సమస్యలను, రైతుల సమస్యలను అర్థం చేసుకుని పాలన కొనసాగించాలని హితవు పలికారు. నిమ్జ్ రైతులు తరతరాలుగా వ్యవసాయమే జీవనాధారంగా తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం నిమ్జ్ రైతుల హక్కులను పరిరక్షించాలని కోరారు. సారవంతమైన వ్యవసాయ భూములను కోల్పోతున్న జహీరాబాద్ ప్రాంత రైతులకు అండగా నిలిచి, అన్నదాతలకు బతుకుపై భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తారనే భావనతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రాంచందర్ ను, పలువురు బిజెపి నాయకులను కూడా ముందస్తుగా అరెస్టు చేశారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, మే 23 (మన వార్తా):** బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు పత్రికా ప్రకటనలో ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి జహీరాబాద్ ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను, తెలంగాణ ఉద్యమకారులను ఉదయం 4 గంటల సమయంలో వారి ఇండ్ల వద్దకు వెళ్లి అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి నిర్బంధించడం ఇదెక్కడి ప్రజాస్వామికం అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థని అడ్డుపెట్టుకొని అక్రమ నిర్బంధాలతో ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించి ప్రజలను నయవంచన చేస్తుందని విమర్శించారు. ఎన్ని అక్రమ నిర్బంధాలు, అరెస్టులు చేసినా, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఈ నయవంచన ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ పరంగా పోరాటం ఆగదని హెచ్చరించారు.

## మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా లావణ్య



**చేగుంట మే 23 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సమాచార పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా చందాయిపేట గ్రామానికి చెందిన లావణ్య, కార్యదర్శిగా బి కొండాపూర్ గ్రామానికి చెందిన స్వప్న, కోశాధికారిగా ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రేణుక, ఎన్నికయ్యారు ఏపీఎం లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు, నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లావణ్య మాట్లాడుతూ మండల సమైక్య అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఏపిఎం లు వెంకటస్వామి, లక్ష్మీ నరసమ్మ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు, సీసీలు శ్వేత, స్వామి, రామస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ మమత వివిధ గ్రామాల సంఘం అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హనుమకొండ మే 23(మనవార్త ప్రతినిధి):** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే విధంగా బడిబాట కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే విధంగా చేపట్టనున్న బడిబాట కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక అవసరమని, తహసిల్దార్, ఎంపీడీవోలు, ఎంఈఓ లు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలు సమావేశాన్ని నిర్వహించుకోవాలని, మండల ప్రత్యేకాధికారిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలలో బడిబాట పై అవగాహన కార్యక్రమాలు అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. జూన్ 6వ తేదీ నుండి వివిధ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రగతిలో వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో కంప్యూటర్ విద్యా బోధన ద్వారా మెరుగుపరిచే విధంగా నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. పాఠశాలల విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు ప్రభుత్వ, కేజీబీవీ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదివేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలకు అవసరమైన వసతుల కల్పన విషయమై ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్లి ఎంఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమాల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివిధ అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎంఈవోలు, తర అధికారులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి.. శంకర్,లక్పతి,మోతీరం



**-పదోన్నతులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయి..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా మే 23 (మన వార్త ప్రతినిధి):** జిల్లాలో ముగ్గురు ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ వీరికి ఎస్.ఐ లుగా పదోన్నతి పొందిన 1.శంకర్ సిరిసిల్ల టౌన్ ప్రస్తుతం,2.లక్పతి వేములవాడ రూరల్ లో,3.మోతీరం బోయినపల్లి లో విధులు నిర్వహిస్తున్న వీరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు,పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమ శిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు,గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి



**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..**

**హనుమకొండ జిల్లా మే23(మనవార్త ప్రతినిధి):** రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్,రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ,వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి,జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, సిహెచ్సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి,ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి,ఇ.వి. శ్రీనివాసరావు,డాక్టర్ సంధ్యారాణి, వేణుగోపాల్,డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి,ఇతర సభ్యులతో పాటు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మే 26, 27 తేదీలలో హసన్ పర్తి లో జరుగు హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



**-నేదునూరి జ్యోతి సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు...**

**హసన్ పర్తి మే 23(మనవార్త ప్రతినిధి):** దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమజీవుల కార్మిక రైతు కూలీల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేదునూరి జ్యోతి తెలిపారు. ఈనెల 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ రెండవ మహాసభ హసన్ పర్తి మండల కేంద్రంలో జరుగుతుందని,26వ తేదీన హసన్ పర్తిలో జరిగే ప్రజా ప్రదర్శన బహిరంగ సభ కు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి,తక్కల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున హసన్పర్తి మండలం కేంద్రంలోని వంగపాహడు గ్రామంలో దోమ రాకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరై గోడ పత్రిక లు ఆవిష్కరించారు జ్యోతి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం భూస్వామ్యం ఫాసిజం రాజ్యమేలుతుందని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కగార్ ఆపరేషన్ పేరుతో చత్తీస్గఢ్ లో విప్లవ కారులను ఎన్కౌంటర్ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితవు పలికారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి మాట్లాడుతూ హసన్ పర్తి ని శాసనసభ నియోజకవర్గంగా ప్రకటించాలని,హసన్పర్తి లో వంద పడకల ప్రాంతీయ వైద్యశాలను ఏర్పాటు చేయాలని,డిగ్రీ కళాశాలను,పాలిటెక్నిక్ కళాశాలను,నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి, వంగపాడు గ్రామ శాఖ కార్యదర్శి దోమ రాకేష్ సహాయ కార్యదర్శులు దోమ మధున, మంద జ్యోతి,దాసు, మంద రమేష్, సంగీ అనిల్,పసుల శ్రీనివాస్, దోమ సరోజ, మంద స్వరూప,దోమ భారతి, దోమ రజిత,మంద సుధాకర్, దోమ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియలు 30,000/- అందజేసిన సిడిపిఓ ఇందిరమ్మ



**జైనూర్ మే 23 ( మాన వార్త )** ప్రతినిధి మండలం ఐసీడీఎస్ కార్యాలయం లో సూపర్వైజర్ పని చేస్తున్న సుజాత (46) గురువారం హార్ట్ ఎటాక్తో చనిపోయిం ది. సుజాత గురువారం ఆసిఫాబాద్ నుంచి జైనూర్కు బస్ ప్రయాణిస్తున్న సమయంలో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ప్రయాణికు లు అంబులెన్స్ లో ఆమెను ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు ఆమె అప్పటికే చనిపోయినట్లు ధృవీకరించారు. 10 నెలల క్రితం ఆసిఫాబాద్ నుండి జైనూర్ కు బదిలీపై వచ్చిన సుజాత, రోజూ ఆసిఫాబాద్ నుంచి డ్యూటీకి వస్తోంది. ఆమెకు భర్త, ఇద్దరు కూతుర్లు, ఓ కొడుకు ఉన్నారు సుజాత సూపర్వైజర్ మృతదేహాన్ని సందర్శించిడిపార్ట్మెంట్ తరపున జైనుర్ సిడిపిఓ ఇందిరమ్మ వారి కుటుంబీకులకు 30,000/- అంతిమ సంస్కారాల నిమిత్తం అందజేశారు. ఉట్నూర్ మండలం శ్యాంపూర్-గోదారిగూడలో శుక్రవారం కుటుంబ సభ్యులు అంతక్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క గోదారిగూడలోని వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి,అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకముందు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. విధుల పట్ల నిక్కచ్చిగా ఉండే సుజాత గుండెపోటుతో మృతి చెందడం. బాధాకరమని అన్నారు.

## ప్రతిపక్షాలు ప్రజా అభివృద్ధిలో భాగమవ్వాలి

**జహీరాబాద్, మే 23 (మన వార్తా):** ప్రజాప్రతినిధి ఫామ్ హౌస్ కు పరిమితం కాకుండా, ప్రజా అభివృద్ధిలో భాగమవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి జహీరాబాద్ పట్టణ శివారులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. హైదరాబాద్ నుండి జహీరాబాద్ కు వచ్చిన ముఖ్యమంత్రి హుగ్గెల్లి బైపాస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన బసవేశ్వర విగ్రహాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించి సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నిమ్జ్ రోడ్డును, రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి శిలాఫలకాలను ప్రారంభించారు. అక్కడే ఏర్పాటు చేసిన మహిళ సహకార సంఘాల స్టాళ్లను పరిశీలించారు. జహీరాబాద్ ఎంపి సురేశ్ కుమార్ షెట్కార్ అధ్యక్షత వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గౌతమ బుద్ధుడి తర్వాత ప్రపంచ శాంతిని సమానత్వాన్ని కోరుకున్న బసవేశ్వరుడి విగ్రహం ప్రారంభించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. కోటి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా 600 బస్సులను ఇచ్చి, వారికి అద్దె వచ్చే విధంగా పథకాలు అమలు చేస్తున్నామని, అదే బాటలో మహిళలకు పెట్రోలు బ్యాంకులను మంజూరు చేశామన్నారు. గత పాలకులు నిరుద్యోగులను రోడ్డు పాలు చేసి, వారి ఇంటినిండా ఉద్యోగాలను తెచ్చుకున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేసి, తర్వాత ప్రజా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని హితవు పలికారు. రైతులు కో ఆపరేటివ్ సొసైటీగా ఏర్పడి చక్కెర కర్మాగారం నిర్మాణానికి ముందుకు వస్తే నిమ్జ్ లో 100 ఎకరాల స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపి సురేశ్ సెట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు, మదన్ మోహన్, సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ మంత్రి చంద్ర శేఖర్, కలెక్టర్ వల్లూరి క్రాంతి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి, తన్వీర్, జహీరాబాద్, ఆందోల్, నారాయణ ఖేడ్ నియోజకవర్గాల మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో డీఎస్పీలు, సిఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వందమంది అన్నార్తులకు పేదలకు అన్న వితరణ కార్యక్రమం




**వేములవాడ మే 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ: రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వందమంది అన్నార్తులకు పేదలకు అన్న వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ అన్న వితరణ కార్యక్రమంలో రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చేకుర్తి నవీన్ పటేల్, దెబ్బటీ ప్రవీణ్, జయరపు శ్రీధర్, ఉ దుతల బాలకృష్ణ పటేల్, పిట్టలదేవరాజ్ పాల్గొన్నారు ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పేదలకు,అన్నార్తులకుఅన్నదానంచేయడానికి దాతలు సహకరించాలని కోరారు వచ్చే విరాళాల ద్వారా అన్నదాన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## నిధులు మంజూరు చెయ్యాలని ముఖ్యమంత్రిని కోరిన మాణిక్ రావు



**జహీరాబాద్, మే 23 (మన వార్తా):** జహీరాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాణిక్ రావు మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు విడుదల చెయ్యాలని ముఖ్యమంత్రిని కోరారు. నియోజకవర్గంలో ఉన్న సుమారు 150 గ్రామ పంచాయితీలకు, ఒక్కో గ్రాణానికి కనీసం 20 లక్షల రూపాయల నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మాణిక్ రావు వినతి పత్రం అందించారు.

## మురుగు కాలువ నిర్మించాలంటూ మహిళల ఆందోళన



**తూప్రాన్, మే 23(మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హైదర్ గుడ లో డ్రైనేజీ లేక వార్డు ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. నేతలు మారిన మా వార్డులో అభివృద్ధి మాత్రం అంతంతే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలంటు పలుమార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో శుక్రవారం వార్డులో మహిళలు ఆందోళన చేపట్టారు. మురుగు కాలువ నిర్మాణం లేకపోవడంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయని ,దీంతో రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టి వార్డు ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని ఆశిద్దాం.

## బిపి షుగర్ క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై అవగాహన సదస్సు




**గంభీరావుపేట .మే 23 మన వార్త ప్రతినిధి.**
గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట గ్రామంలో శుక్రవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ సి డి,పై అవగాహన సదస్సు డబ్ల్యూ హెచ్ ఆర్ వో, ప్రతినిధి డాక్టర్ శైలేంద్రనాథ్ నిర్వహించారు. డాక్టర్ , మాట్లాడుతూ బీపీ షుగర్ , క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై ఏఎన్ఎంలు మరియు వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ రమేష్ వినోద్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో తడిచి మొలకెత్తిన ధాన్యం



**గంభీరావుపేట. మే 23 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని మల్లారెడ్డిపేట ఐకెపి సెంటర్లలో గత 15 రోజుల కింద ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన రైతు ఆవుల బిక్షపతి, కొనుగోలు నిర్లక్ష్యం వల్ల వారి ధాన్యం అకాల వర్షాలకు కొనుగోలు సెంటర్లో మొలకలు వచ్చాయి, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు, ఆరుకాలం పండించిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన కొనుగోలు ఐకెపి లో సెంటర్ నిర్లక్ష్యం వల్ల పండించిన పంట నష్టపోతున్నామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు వెనువెంటనే అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేసి న్యాయం చేయాలని రైతు వేడుకుంటున్నాడు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనిల్ రెడ్డి



**గజ్వేల్ మే 23 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఈ రోజు తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు%డ%సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో కలిసి శాలువతో సత్కరించి,పూలబొకేతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి..మంత్రిని కలిసిన వారిలో గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందకుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు ముకుంద్ రెడ్డి,వెంకటేష్,భాస్కర్,శ్రీకాంత్,గణేష్ తదితరులున్నారు.

## పామాయిల్ తోటలు పరిశీలించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 23 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఈరోజు దమ్మపేట మండలం మారుమూల గిరిజన ప్రాంతం పామాయిల్ గిరిజన రైతు తోటలు జగ్గారం. గండుగులపల్లి గ్రామాలలో సన్నా చిన్న కారు రైతు తోటలు పరిశీలించి ఆఫ్ టైప్ మొక్కలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో వారి తోటలు చూసి కొన్ని చెట్లు తొలగించిన వాటిని కూడా పరిశీలించడం జరిగింది.ప్రభాకర్ రెడ్డి పామాయిల్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 1.పామాయిల్ తోటలు వేసుకుని అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సోదరులను ప్రోత్సహిస్తూనే మరొక్క కుంభకోణం కొంతమంది అధికారులు చేస్తుంటే రక్షించ వలసిన వాళ్ళు కాపాడ వలసిన వాళ్లు ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు గిరిజన ఎమ్మెల్యేలు ఉన్నా కూడా అక్రమాలు అరికట్టలేని పరిస్థితుల్లో ఉన్నారని వ్యక్తపరిచారు. 2016 నుండి 2022 వరకు ఓ ప్రభుత్వ ఉద్యోగి నాసిరకం మొక్కలు నర్సరీలో కలిపి రైతు తోటలకి సప్లై చేసినారని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తూ ఉంటే కనీసం రైతు బాధ తెలుసుకోవటానికి స్థానిక ఎమ్మెల్యేకూడా మా బాధలు తెలుసుకోవడానికి ఖాళీ లేనట్లు వ్యవహరిస్తున్నారని వ్యక్తపరుస్తున్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించండి. విత్తన చట్టంలో ఆయిల్ ఫామ్ ని చేర్చండి. అక్రమాలను వెలుగు తీయండి. మీరు చేయకపోతే మా బిజెపి పార్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియపరిచి తగు న్యాయం చేయుటకు రైతు పక్షాన మేము ఉంటామని. ఈ ఆఫ్ టైప్ పామాయిల్ మొక్కల సమస్య ప్రభుత్వ దృష్టికి కేంద్ర ప్రభుత్వ దృష్టికి సంబంధించిన అందరికీ తెలియపరుస్తారని ఉద్దేశంతో ఈరోజు ఈ సమస్య ఈ జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి గారికి వివరించటం జరిగింది మా యొక్క సమస్యని తెలుసుకొని మా గిరిజన తోటలు నష్టపోయిన రైతు సోదరుల తోటలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు న్యాయం చేస్తారని న్యాయం చేయాలని ఈ సమస్య పరిష్కారం కోసం రైతు సోదరులకు అండగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వారిని గిరిజన నాయకుడిగా కోరనైనది. ఈ కార్యక్రమంలో.. రైతులు రైతు సంఘ నాయకులు తుంబూరు మహేష్ రెడ్డి చెలికాని సూరిబాబు వెంకట్రావు కొరస. వీరస్వామి. కురుస ముత్యాలు కొమరం భీముడు వెంకటరావు వసంతరావు వీరస్వామి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## సుజాతనగర్ మండలంలో ఎమ్మార్పీఎస్ కమిటీ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 23( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మూడు మండలాల ఇంచార్జ్ నల్లగట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతియ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వర్లుమాదిగ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహారావుమాదిగ హాజరయ్యారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం పోరాటం 30 ఏళ్ల ఉద్యమమని ప్రపంచ చరిత్రలో ఒక జాతి ఉద్యమం ఇంతకాలం సుదీర్ఘంగా పోరాటి హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారం సాధించే దిశగా ముందడుగు వేయలేదని అంతిమం వరకు పోరాడి హక్కులు సాధించుకుంది ఈ ఎమ్మార్పీఎస్ అని అన్నారు. వివక్ష ఉన్నంతవరకు ఎమ్మార్పీఎస్ ఉంటుంది ఏపూరి సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కులాలకు మతాలకు అతీతంగా అందరికీ వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతరం దండోరా ఉద్యమం పీడిత వర్గాలకు అండగా పోరాడుతుందని ఎంఎస్పి ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి ఏపూరివెంకటేశ్వర్లుమాదిగపిలుపునిచ్చారు సుజాతనగర్ మండల కమిటీ సమావేశానికి నల్లగట్ల వెంకన్న అధ్యక్షతన నిర్వహించగాముఖ్యఅతిథిగా ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని ప్రసంగించారు మూడు దశాబ్దాలకు ముందు కులం పేరు చెప్పుకోలేని మాదిగ జాతి ఈ రోజున సమాజానికి దిక్సూచిగా నిలిచి పీడిత కులాలకు పోరాట స్ఫూర్తిని రగిలించిన ఆ మహనీయుడు పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆయన అడుగుజాడల్లో సమాజాన్ని సామాజిక న్యాయం వైపు నడిపించి బడుగులకు రాజ్యాధికారం సాధించి సాధించడానికి ఎమ్మార్పీఎస్.నిరంతరంకొనసాగుతుందని ఈ ఆలోచన దిశగా యావత్ మాదిగ జాతి రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి అణగారిన కులాలకు ఐక్యం చేయడానికి మాదిగ జాతి కృష్ణ మాదిగ అండగా నిలబడాలని ఏపూరి పిలుపునిచ్చారు ఈసమావేశంలో హైదరాబాద్ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహారావు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాటం జాతిని ఐక్యం చేసి రాజ్యాధికారం సాధించిందని ఆయన గర్వంగా చెప్పారుకార్యక్రమం అనంతరం సుజాతనగర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా చర్ల నవీన్, కో కన్వీనర్ గా దంసలపురి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ గా కత్తి బాలకృష్ణను నియమించడం జరిగింది.గౌరవ సలహాదారులుగా వేల్పుల భాస్కర్ కత్తి వెంకన్న కనుకుంట్ల నిర్మల దామెర్ల సర్వయ్య పెంబల నరసింహారావు కాకాటి తిరుపతిరావు, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కాకాటి బాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండలంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 23 (మనవార్త ప్రతినిధి)**
సుజాతనగర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మూడు మండలాల ఇంచార్జ్ నల్లగట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతియ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వర్లుమాదిగ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహారావుమాదిగ హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం పోరాటం 30 ఏళ్ల ఉద్యమమని ప్రపంచ చరిత్రలో ఒక జాతి ఉద్యమం ఇంతకాలం సుదీర్ఘంగా పోరాటి హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారం సాధించే దిశగా ముందడుగు వేయలేదని అంతిమం వరకు పోరాడి హక్కులు సాధించుకుంది ఈ ఎమ్మార్పీఎస్ అని అన్నారు. వివక్ష ఉన్నంతవరకు ఎమ్మార్పీఎస్ ఉంటుంది ఏపూరి సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కులాలకు మతాలకు అతీతంగా అందరికీ వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతరం దండోరా ఉద్యమం పీడిత వర్గాలకు అండగా పోరాడుతుందని ఎంఎస్పి ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. సుజాతనగర్ మండల కమిటీ సమావేశానికి నల్లగట్ల వెంకన్న అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని ప్రసంగించారు మూడు దశాబ్దాలకు ముందు కులం పేరు చెప్పుకోలేని మాదిగ జాతి ఈ రోజున సమాజానికి దిక్సూచిగా నిలిచి పీడిత కులాలకు పోరాట స్ఫూర్తిని రగిలించిన ఆ మహనీయుడు పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆయన అడుగుజాడల్లో సమాజాన్ని సామాజిక న్యాయం వైపు నడిపించి బడుగులకు రాజ్యాధికారం సాధించి సాధించడానికి ఎమ్మార్పీఎస్ నిరంతరం కొనసాగుతుందని ఈ ఆలోచన దిశగా యావత్ మాదిగ జాతి రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి అణగారిన కులాలకు ఐక్యం చేయడానికి మాదిగ జాతి కృష్ణ మాదిగ అండగా నిలబడాలని ఏపూరి పిలుపునిచ్చారు ఈ సమావేశంలో హైదరాబాద్ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహారావు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాటం జాతిని ఐక్యం చేసి రాజ్యాధికారం సాధించిందని ఆయన గర్వంగా చెప్పారు. కార్యక్రమం అనంతరం సుజాతనగర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా చర్ల నవీన్, కో కన్వీనర్ గా దంసలపురి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ గా కత్తి బాలకృష్ణను నియమించడం జరిగింది. గౌరవ సలహాదారులుగా వేల్పుల భాస్కర్ కత్తి వెంకన్న కనుకుంట్ల నిర్మల దామెర్ల సర్వయ్య పెంబల నరసింహారావు కాకాటి తిరుపతిరావు, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కాకాటి బాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు ఘన సన్మానం




**జమ్మికుంట/ హుజూరాబాద్, మే 23( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలోని స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ ఫోటోకాన్ కరాటే డు అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో బెల్ట్ మెరిట్ టెస్టులో కరాటే విద్యార్థులు విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్ , తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ పాల్గొని బెల్ట్ మెరిట్ టెస్టులలో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ను తన వృత్తిగా ఎంచుకొని ఎంతోమంది విద్యార్థుల ను తీర్చిదిద్దుతు వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న కృషీవలుడు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ను మనస్ఫూర్తిగా అభినందించి నారు.కరాటే విద్యార్థులను మానసికంగా పరిపక్వత చెందునట్లు చేయడమే కాకుండా శారీరకంగా దృఢ పరుస్తుందని, అదేవిధంగా కరాటే పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తూ వారు సమాజంలోని ఏ సమస్యనైనా ఎదుర్కోవడానికి సంసిద్ధులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తూ తమను తాము రక్షించుకోవడానికి కరాటే దోహదపడుతుందని వారు విశ్వాసాన్ని వ్యక్తపరిచినారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా గణేష్,, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ ,ప్రైవేట్ కాలేజ్ ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అంబాల ప్రభాకర్,బీ రాజ్ కుమార్, టి.గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ,శ్రీనాథ్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యానికి శ్రీరామరక్ష



**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుకునూరుపల్లి వైద్యాధికారిణి...**
**గజ్వేల్ మే 23 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుకునూరుపల్లి పరిధిలోని రిమ్మనగూడ గ్రామంలో డ్రై-డే ఫ్రై-డే కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ నుండి దాతర్ పల్లి రోడ్డు వరకు,దోకి స్వామి ఇంటి నుండి అంగన్వాడీ టీచర్ ఇంటి వరకు కమ్మ యాదగిరి ఇంటి నుండి చిప్ప నరసింహులు ఇంటి వరకు గ్రామపంచాయతీ నుండి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ వరకు మరియు గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఇంటింటికి తిరిగి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. ఇంటి పరిసరాలలో .మురుగునీటి గుంటలు లేకుండా చూసుకోవాలని ,ఇంటి ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని పగిలిన కుండలు, టైర్లు, కొబ్బరి చిప్పలు, లేకుండా నీటి నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలను చైతన్యవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అఖిల గారు మాట్లాడుతూ ఋతుపవనాలు త్వరలో వస్తున్నాయని రాబోయే వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలను మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై- డే ఫ్రై-డే పాటించి ఇంటిలో అపరిశుభ్రంగా ఉన్న పనికిరాని వస్తువులను బయటపడేసి, ఇంటిని, ఇంటి పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు. ఇంట్లో ఉన్న చెత్తాచెదారని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, ఇంటిలోకి దోమలు రాకుండా దర్వాజలకు, కిటికీలకు, జాలిలు బిగించుకోవాలని ఓడ మాస్, గుడ్ నైట్ వాడి దోమల నుండి రక్షణ పొందాలన్నారు, నిద్రిస్తున్న సమయంలో దోమతెరలు వాడాలని, వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, ఎవరికైనా జ్వరాలు, జలుబు, వాంతులు, విరోచనాలు ,అయితే వెంటనే గ్రామంలో ఆశ వర్కర్స్ గాని, స్థానిక కు గాని దగ్గరలో ఉన్న హాస్పిటల్లో సంప్రదించగలరని కోరనైనది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ ఎం. పి. హెచ్. ఈ.వో .%దీ%.ప్రేమ్ చందు. హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఫీల్డ్ వర్కర్ %చీ% .రమేష్, విలేజ్ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది యాదగిరి నర్సింలు, స్థానిక ,ఏఎన్ఎం మంజుల ,ఆశ వర్కర్లు హేమలత ,దర్గమ్మ, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.

# అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అంధజేత



**వాజేడు మే 23 మనవార్త**
వాజేడు మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో జిముడ బక్కయ్య భార్య దుర్గక్క ( 45 ) అను మహిళ కొంత కాలంగా అనారోగ్యంతో సమస్యతో బాధపడుతూ శుక్రవారం రోజున చనిపోయింది.చంద్రుపట్ల గ్రామంలోని జిముడ లక్ష్మాన్, బాగుతూ సమ్మయ్య, బాగుతూ శ్రీకాంత్, జనగాం గంగరాజు,బాగుతూ లక్ష్మయ్య,జిముడ జ్ఞానేందర్, రాంటేంకి రాంమూర్తి, బడిశా క్రిష్టయ్య, చిడుముల వెంకటి అను నేతకానీ కులస్తులు జిముడ దుర్గక్క ధావన సంస్కారాలకు డబ్బులు ఇంట్లో లేవని తెలుచుకున్న యువకులు మన నేతకానీ కులస్థులకు ఆపద వస్తే ఆర్థిక సహాయం చేయాలనీ అలోచన చేసి గ్రామంలో ఉన్న ఇంటింటికి తిరిగి గ్రామస్తులు తోచినంత డబ్బులు వివ్వటంతో వసూలు చేశారు.గ్రామంలో సుమారుగా 60 కుటుంబాలు వద్ద 29000 రూపాయలు వసూలు చేసి మృతురాలు భర్త జిముడ బక్కయ్య కుటుంబనికి 29 వేల రూపాయలు గ్రామస్తులు అందజేసి మానవత్వం చాటుకున్నరు.

# వచ్చే దసరా, దీపావళి పండుగలు నూతన గృహంలో చేసుకోవాలి: కలెక్టర్ సందీప్ కుమార్



**గంభీరావుపేట. మే 23 మనవార్త ప్రతినిధి.**
ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వవద్దు, ఎవరైనా డబ్బులు అడిగితే కలెక్టర్ కి ఫోన్ చేయాలి. 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి. పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు. గంభీరావుపేట మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు 30 రోజులు లోగా ప్రారంభించీ వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. బుధవారం కలెక్టర్ గంభీరావుపేట మండలం లో రెండో విడత క్రింద 507 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు దత్తసాయి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, గంభీరావుపేట మండలంలో రెండో విడత కింద 507 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. పైరవీలు అవసరం లేదు ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయవలసిందిగా స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ సెక్రెటరీ నుండి తాసిల్దారి కి సమాచారం అందిస్తే వారే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తారని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా విడుదల ఎంపిక చేస్తామని తెలిపారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి హన్మంతు, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ విజయ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రాజేందర్, తాసిల్దార్ మారుతి రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

# పార్టీ నేతలు పిచ్చాసుపత్రిలో పరీక్షలు చేయిస్తే బాగుంటుంది




**-ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్...**
**గజ్వేల్ మే 23 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
కాళేశ్వర బారాజ్ లను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి కూల్చారని కేటీఆర్ ఆరోపించడం పట్ల ఆయన మానసిక పరిస్థితిపై అనేక అనుమానాలు వస్తున్నట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజహర్ జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి ముమ్మద్ అజ్గర్ తోహిద్ తో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీలో మూడుముక్కలాట కొనసాగుతుండ%శీ%డం, అభద్రతాభావంతో ఉన్న ఆయన మానసిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ నేతలు ఆయనను పిచ్చాసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించాలని సలహా ఇచ్చారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత ఆమె తండ్రి కెసిఆర్ కు రాసిన లేఖతోనే బిఆర్ఎస్ పార్టీ దుస్థితి అర్థమవుతుండగా, తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ తంటాలు పడుతున్నట్లు చెప్పారు. కాళేశ్వరం అవినీతిని కాంగ్రెస్ పార్టీ మొదటినుండి బహిర్గతం చేస్తుండగా, నిష్పక్షపాతంగా జరుగుతున్న దర్యాప్తు కమిషన్ వద్ద వివరాలు వెల్లడించాలని సూచించారు. అయితే కమిషన్ ఎదుట హాజరు నుండి తప్పించుకోవడానికి కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు పన్నుతున్న కుట్రలో భాగంగానే రైతులు, ప్రజలను రెచ్చగొడుతున్నట్లు స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో కెసిఆర్ కుటుంబం ఒక్కొక్కరుగా అమెరికా వెళ్తుండడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు. ఏడు దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు చారిత్రాత్మక కట్టడాలుగా నిలుస్తుండగా, కేవలం కమిషన్ల కోసం అంచనాలు పెంచి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వారి అవినీతిని బట్టబయలు చేసిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత కేసీఆర్ ప్రభుత్వ%శీ% పూర్తిగా దిగజార్చినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు వివరించారు.

# మహిళలు అన్ని రంగాల్లో భాగస్వాములు కావాలి




**-మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు...**
**జమ్మికుంట, మే 23( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ 2.0 లో భాగంగా మహిళలు అన్ని రంగాల్లో భాగస్వాములు అయి అర్షిక పురోగతిని సాధించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. జ్యోతి, సీ.ఎల్ ఆర్పీ మంజుల తో కలిసి పరిశీలించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణిలు మాట్లాడుతూ మహిళా సంఘంలోని సభ్యులు రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని విధిగా సంరక్షించాలన్నారు. మొక్కలు సక్రమంగా పెరిగే విధంగా పూర్తి భాద్యత సంఘ సభ్యులదే ఉంటుందని అయన అన్నారు. వర్షాకాలంలో కానీ, చలి కాలంలో కానీ, ఎండ కాలంలో కానీ వాటిని సంరక్షించి, వాటి పరిరక్షించాలని అయన పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రానున్న రోజుల్లో నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్పిలు, సంఘ సభ్యులు, ఈ ఈ శ్రీ కాంత్ పాల్గొన్నారు.

# తూప్రాన్ లో శనివారం గంగమ్మ తల్లి బోనాల జాతర



**తూప్రాన్, మే23(మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ పెద్ద చెరువు కట్టపై వెలసిన శ్రీ గంగమ్మ తల్లి బోనాల జాతర శనివారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘం అధ్యక్షుడు, జిల్లా మత్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్ తెలిపారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల జాతరను తూప్రాన్ గంగపుత్ర సంఘం నుండి ప్రారంభించి, స్థానిక పెద్ద చెరువు కట్ట వద్ద గల గంగమ్మ గుడి వద్దకు బోనాలతో మహిళలు తరలి వెళ్తారని ఆయన పేర్కొన్నారు.

# పేదల పెన్నిధి కాంగ్రెస్ పార్టీ..



**జమ్మికుంట/హుజూరాబాద్, మే 23( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల,పరిస్థితి బాగోలేక ఇబ్బందుల పాలైనవారికి సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఆదుకుంటుందని, పేదల పెన్నిధి కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట పట్టణ,మండల,వీణవంక,ఇళ్ళందకుంట మండలాలకు చెందిన 86 మంది లబ్దిదారులకు రూ. 30,44,000 విలువ చేసే చెక్కులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు చెక్కులను వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని,తమ దగ్గరికి వచ్చిన వెంటనే చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట,వీణవంక,ఇళ్ళంధకుంట మండలాలకు చెందిన మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షుడు,ఇళ్ళందకుంట దేవాలయ చైర్మెన్,డైరెక్టర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పరామర్శ..



**జమ్మికుంట, మే 23( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి లో పది రోజుల క్రితం విజయగిరి వజ్రమ్మ (96) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి పరశురాం, అన్నం ప్రవీణ్, పాథకాల అనిల్ ,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మనవార్త కథనానికి మున్సిపల్ అధికారుల స్పందన...



మన వార్త
MANA VAARTHA

మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారం

**జమ్మికుంట, మే 21( మన వార్త ప్రతినిధి):** చెత్తాచెదారంతో పూడుకుపోయి మురికి కాలు దుర్వాసన వేదజల్లుతుంది. పట్టణంలోని పాత ఐ ఒ సీ పెట్రోల్ బంక్ సమీపంలో మురికి కాలువ చెత్తా చెదారం,ప్లాస్టిక్ వ్యర్థాలతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. మురికి కాలువ నిండా చెత్తా చెదారం, ప్లాస్టిక్ బాటిల్స్, కవర్ల తో మురికి కాలువ నిండి మురుగు నీరు పారకుండా నిలిచినప్పటికి కాలువలో పూడిక తీయించకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా ఈ మురికి కాలువ క్రమేణా కూడుకుపోతు ప్రధాన రహదారికి వరకు చేరి వాహన దారులకు ప్రమాదకర%శీ%గా మారింది.అధికారులు స్పందించకపోవడం తో వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి మురికి కాలువలో పూడిక తీయించి,రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

epaper.manavaartha.net
22 May 2025 - Page 6



**జమ్మికుంట, మే 23( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట లో చెత్తాచెదారంతో పూడుకుపోయి మురికి కాలువ దుర్వాసన వేదజల్లుతుందనే సంచిక మనవార్త దిన పత్రికలో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మనవార్త దినపత్రిక ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులకు, ప్రజలకు వరదిగా ఉంటూ తనవంతు పాత్ర వహిస్తూ ముందుకు సాగుతుందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కమలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం..



**మనవార్త, మే 23(మనవార్త)** కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రదేశ్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ సన్నాహక సమావేశాన్ని నిర్వహించామని అన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని కాంగ్రెస్ రాష్ట్ర పరిశీలకులు మక్సూద్ అహ్మద్,వినయ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్,మండల స్థాయి,గ్రామ శాఖ అధ్యక్షుల పోటీకి పలువురు దరఖాస్తులు ఇవ్వగా వాటిని పరిశీలిస్తమని అన్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని,ఎవరైనా ధిక్కరిస్తే ఇకపై ఉపేక్షించేది లేదని,క్రమ శిక్షణ గల నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని,దశల వారీగా ప్రతీ ఒక్కరికీ అవకాశం వస్తుందని,ఓపికగా ఉండాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి,గ్రామస్థాయి నాయకులు,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్,డైరెక్టర్లు,సీనియర్ నాయకులు,బీసీ,ఎస్సీ సెల్,మైనారిటీ సెల్,సోషల్ మీడియా,యూత్ కాంగ్రెస్, అనుభంద సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మికుంటలో తిరంగా యాత్ర..




**జమ్మికుంట, మే 23( మన వార్త ప్రతినిధి):** ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు తిరంగా యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తిరంగా ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గం లో ఉగ్రవాదులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని , ఉగ్ర మూకుల దాడిని యావత్ దేశం ముక్తకంఠంతో ఖండించిందని తెలిపారు. ఉగ్రవాదుల చర్యలతో భారతీయుల రక్తం మరిగిపోయిందన్నారు. టెర్రరిస్టులకు పాకిస్తాన్ దేశం అడ్డగా మారిందని , అనేక ఉగ్ర సంస్థలు ఇక్కడి పాకిస్తాన్ కేంద్రంగానే (టెర్రరిస్ట్ యూనివర్సిటీ) తమ సంస్థ కార్యకారపాలను కొనసాగిస్తున్నాయన్నారు. అందుకే ఉగ్రముకల సంస్థల (యూనివర్సిటీ) లను , ఉగ్రవాదుల ఏరివైతే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టిందని , అందులో భాగంగా దేశ త్రివిధ దళాలకు , సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ తమ సత్తా చాటి , దేశశక్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. టెర్రరిస్ట్ స్థావరాలను పూర్తిస్థాయిలో భారత సైన్యం మట్టు పెట్టిందని , వందమంది ఉగ్రవాదులను , ఉగ్ర ముఖ్య నేతలను ఇండియన్ ఆర్మీ హత మార్చిందని పేర్కొన్నారు. దీంతో దాయాది దేశం, ఉగ్రముకలు తోక ముడిచాయని, మూడు రోజుల్లోనే కాళ్ల బేరానికి వచ్చాయన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని,26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు. పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు. చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధానమంత్రి తో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారిందన్నారు. భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో పాకిస్థాన్ కు నిద్రలేని కాలరాత్రులుగడిపేలాచేశారని,రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, జమ్మికుంట రూరల్ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, వీణవంక అధ్యక్షులు నరేష్, హుజూరాబాద్ అధ్యక్షులు తుర్పాటి రాజు, మాజీ జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, శీలం శ్రీను, పుప్పాల రఘు, వ్యాపారవేత్త ఆకుల రాజయ్య, సామల ప్రతాప్ రెడ్డి, డాక్టర్ ముక్కా రాజేశ్వరయ్య, ఉడుగుల సురేష్, శీల జయప్రకాష్, గాండ్ల సంపత్, పల్లెపు రవి, అప్పం మధు, మోతె స్వామి, పీజేఆర్, ఉడుగుల మహేందర్, మురికి మహేష్, బొజ్జ శరత్, రాసమల్ల కుమార్, మేడిపల్లి లక్ష్మన్, కొలకాని అరవింద్, సిరియాల విజయ్, కనుమల్ల లక్ష్మి, యగ్గని చందు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ తిరంగా యాత్రలో పాల్గొన్న పట్టణ ఆర్యవైశ్యులు...




**వేములవాడ మే 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** వేములవాడ పట్టణంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన దానిలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన తిరంగా యాత్రలో వేములవాడ పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు ఈ యాత్ర భీమేశ్వరాలయం నుండి తెలంగాణ అమరవీల స్థూపం వరకు కొనసాగింది ఈ యాత్రలో పట్టణ ఆర్యవైశ్యులు కటుకం శ్రీనివాస్, కటుకం నాగరాజు, రేణు కింద అశోక్, కటుకం జనార్ధన్, బండ వేణు పాల్గొన్నారు ఆపరేషన్ సింధూరులో పాల్గొన్న జవాన్లకు కృతజ్ఞతలు తెలియజేశారు

## వేములవాడలో విజయవంతంగా తిరంగ యాత్ర

### భారత సైన్యానికి మద్దతుగా బీజేపీ నేతృత్వంలో మహా ర్యాలీ...



**వేములవాడ మే 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా నిర్వహించిన తిరంగ యాత్రను నియోజకవర్గ స్థాయిలో బీజేపీ కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పార్టీ ఇంచార్జి చెన్నమనేని వికాస్ బాబు, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రూరల్ మరియు అర్బన్ అధ్యక్షులు, చందుర్తి మండల అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, హిందూ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు భారీగా పాల్గొన్నారు. ఈ యాత్ర "ఆపరేషన్ సిందూరు"కు మద్దతుగా, భారత సైన్యానికి సంఘీభావం ప్రకటిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బాసటగా నిలిచే విధంగా సాగింది. పౌరుల నుంచి విశేష స్పందన లభించడంతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.